నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం | 02 అక్టోబర్ 2024 | పేజీలు 8

# దాతృత్వం చాటుకున్న అపస్మా ప్రతినిధులు

- వరద బాధితుల సహాయార్థం రూ.1.20 లక్షల వితరణ
- ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదగా అందజేత



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు గ్రామంలో టీడీపీ ప్రధాన కార్యాలయంలో అపస్మా ప్రతినిధులు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ని మర్యాద పూర్వకంగా కలసి, వరద బాధితుల సహాయార్థం అపస్మా ఆధ్వర్యంలో 1 లక్ష 20 వేల రూపాయలను దుత్తలూరు సిద్ధార్థ పాఠశాల కరస్పాండెంట్ కె.ఉదయశంకర్ రెడ్డి సేకరించి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా అపస్మా నియోజకవర్గ ప్రెసిడెంట్ కేవీ రత్నంకు అందించారు. ఈ మొత్తాన్ని మంత్రి నారా లోకేష్‌కు అందిస్తామని తెలియజేశారు.

### గృహ రుణాల మంజూరును

# వేగవంతం చేయండి

## నగరపాలక సంస్థ కమీషనర్ సూర్యతేజ

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని సిటీ, రూరల్‌కు సంబంధించి గృహాలకు బ్యాంకు రుణాల మంజూరు చేసే విషయంపై బ్యాంకు అధికారులతో నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మెప్మా సిబ్బంది, వివిధ బ్యాంకుల మేనేజర్లతో బుధవారం నగరపాలక సంస్థ కమీషనర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా రుణ మంజూరు వేగవంతం చేయాలని, సదరు బ్యాంకు అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా ఐదు మంది లబ్ధిదారులకు రూ.35 వేల చొప్పున మెప్మా ద్వారా మంజూరు అయిన రుణ సొమ్మును కమీషనర్ ద్వారా అందజేశారు. సమావేశంలో అదనపు కమిషనర్ శర్మద, మెప్మా పీడీ రవీంద్ర, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, ఎల్‌డీఎం హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్లు, మెప్మా సిబ్బంది, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలో

# ప్రశాంతంగా గ్రామాలు

- ఎక్కడా అక్రమ కేసుల భయం లేదు
- పింఛన్ పంపిణీ సందర్భంగా అవ్వా తాతల ముఖాల్లో ఆనందం
- సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రశాంతంగా ప్రజలు
- తప్పుడు రాతలపై నిప్పులు
- మంచితనాన్ని చేతగానితనంగా భావించొద్దని వ్యాఖ్య
- గత ఎమ్మెల్యే ఎన్ని అక్రమాలకు పాల్పడ్డారో ప్రజలందరికీ తెలుసు
- వేమిరెడ్డి దంపతులు



**విడవలూరు, మేజర్‌న్యూస్ :**

చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక అక్రమ కేసుల భయం లేకుండా గ్రామాలు ప్రశాంతంగా ఉన్నాయని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేసి చూపుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి బుచ్చిరెడ్డిపాలెం పట్టణం వవ్వేరులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంగళవారం పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రేషన్ కార్డులు, కొత్తగా పింఛన్ నమోదుకు సంబంధించిన పలు సమస్యలను గ్రామస్తులు వారి దృష్టికి తెచ్చారు. వేమిరెడ్డి దంపతుల ఆదేశాలతో బుచ్చిరెడ్డిపాళెం తహసీల్దార్, ఎంపీడీఓ పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. పింఛన్ పంపిణీ సందర్భంగా అవ్వాతాతల ముఖాల్లో ఆనందం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. నాయకుల మధ్య వర్గపోరు గ్రామాభివృద్ధికి ప్రధాన ఆంటంకమన్నారు. నాయకులు ఐకమత్యంగా ఉండి గ్రామాభివృద్ధికి పాటు పడాలని హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న చంద్రబాబు -మిగతా 2లో

# రూ.8.100 కోట్లు ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం

- అబద్దాలకు చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్
- సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలి
- మాజీ మంత్రి కాకాణి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి విద్యుత్ చార్జీలను తగ్గిస్తానని చెప్పి ప్రజలపై ఈ రోజు ఎనిమిది వేల 100 కోట్లు విద్యుత్ చార్జీల మోత ప్రజలపై భారం మోపుతున్నాడని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. - నెల్లూరు, మేజర్‌న్యూస్ :



2లో



### ఖాళీ ప్లాట్ల యజమానులను గుర్తించి

# నోటీసులు ఇవ్వండి

-- కమిషనర్ సూర్యతేజ --

లోపల పేజీలో

# ఫోర్జరీ కేసులో బొబ్బల పేరు

- బొబ్బల శ్రీనివాస్ యాదవ్ అరెస్టుకు రంగం సిద్ధం
- సాంకేతిక ఆధారంగా హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తింపు



2లో

### జలదంకి వైద్యశాలపై

# అన్నీ అసత్య ఆరోపణలే

- అంకిత భావంతో వైద్య సేవలు
- డాక్టర్ శ్రీనివాసులు

2లో..





# హౌసింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం

- రాజకీయాలతో సంబంధం లేకుండా సేవ చేయడమే నా లక్ష్యం
- దైవ కార్యంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది
- బుచ్చిరెడ్డి పాళెం పట్టణ అభివృద్ధి కోసం పాటుపడుతా
- అభివృద్ధే లక్ష్యంగా ఛైర్ పర్సన్ సుప్రజ నాతో కలిసి నడిచారు.
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** రాజకీయాలు, ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమనీ ఎంపీ ఏమి రెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. వేమిరెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో బుచ్చిరెడ్డి పాళెం ఖాజా నగర్ లో ఆల్ అమీన్ మసీదు ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన గృహ సముదాయాన్ని మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా లెక్క చేయకుండా ఎన్నికలలో తమ విజయానికి కృషి చేసిన బుచ్చిరెడ్డి పాళెం ముస్లిం మైనారిటి నాయకులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. దైవ కార్యంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణ అభివృద్ధి కోసం తనతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన మున్సిపల్ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్లకు ఆమె అభినందనలు తెలియచేసారు. తెలుగుదేశం పార్టీకి చెందిన కొత్త, పాత కౌన్సిలర్లను సమన్వయం చేసుకొని బుచ్చి పట్టణానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు. బుచ్చి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తనకు సహకరించాల్సిందిగా స్థానిక నాయకులను కోరారు. స్థానిక టిడిపి మైనారిటి నాయకులు బచ్చెభాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు ఎం వి శేషయ్య, బత్తుల హరికృష్ణ, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ తాళ్ళ స్వామి,యువ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ చంద్ర శేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్లు శ్రీదేవి, కత్తి నాగరాజు, పఠాన్ నస్రీన్, రాచూరి సత్యం, ప్రసాద్, రహమత్‌లతోపాటు స్థానిక నాయకులు సూరా శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రూ.8.100 కోట్లు ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం

- అబద్దాలకు చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్
- సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలి
- మాజీ మంత్రి కాకాణి విమర్శ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి విద్యుత్ చార్జీలను తగ్గిస్తానని చెప్పి ప్రజలపై ఈ రోజు ఎనిమిది వేల 100 కోట్లు విద్యుత్ చార్జీల మోత ప్రజలపై భారం మోపుతున్నాడని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటాడుతూ.. కరెంట్ చార్జీలు పెంచకుండా, నాణ్యమైన కరెంట్ ఇస్తానని చెప్పి చార్జీలు పెంచేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారని తెలిపారు. సనాతన ధర్మం గురించి మాట్లాడే పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం గురించి పూర్తిగా తెలుసుకుని మాట్లాడాలని కోరారు. నిత్యావసరాలు ఆకాశాన్ని అంటుంతున్నాయని కూరగాయల ధరలు కొండెక్కుతున్న పట్టించుకునే నాధుడే లేడు అన్నారు. మెగా డీఎస్సీ, నిరుద్యోగ భృతి ఊసే లేదని విమర్శించారు. ఉచిత బస్సు అన్నాడే కానీ ఇంత వరకు దాని ఊసే లేదన్నారు. ఇచ్చిన హామీలను ఏగొట్టి ప్రజలపై అదనపు భారం మోపుతున్నాడని ఆరోపించారు. చంద్రబాబు మొఖం చూస్తేనే అసహ్యం వేస్తుందని నిత్యం అబద్దాలు చెబుతున్నాడని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే కరెంట్ చార్జీలు తగ్గిస్తానని పులివెందుల ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు చెప్పారని చెప్పారు. 100 రోజుల పరిపాలనలో చంద్రబాబు చేసింది శూన్యమన్నారు. దాన్ని డైవర్ట్ చెయ్యడం కోసం దేవ దేవుడ్ని వాడుకుంటున్నారని విమర్శించారు. ప్రజలపై యూనిట్‌కి 4.14 నుంచి 6.69 పైసలు భారం పడే అవకాశం.. రాష్ట్ర ప్రజలు మీద 8100 కోట్ల భారం పడనుందని చెప్పారు. చంద్రబాబు హయాంలో విద్యుత్ వినియోగం చాలా తగ్గితే జగన్ హయాంలో భారీగా పెరిగిందన్నారు. విద్యుత్ రంగాన్నీ చంద్రబాబు నాశనం చేశారని డిస్కమ్‌లు కుప్పకులాయని సూచించారు. డిస్కమ్‌లకు ఇవ్వాల్సిన బకాయిలను చంద్రబాబు ఇవ్వకుండా ఎగ్గొట్టి పోతే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ చెల్లించారని తెలిపారు. చంద్రబాబు బుద్ధి మార్చుకుని హామీకి కట్టుబడి విద్యుత్ బాదుడ్ని ఆపాలని ఆయన సూచించారు.

# జలదంకి వైద్యశాలపై అన్నీ అసత్య ఆరోపణలే

**జలదంకి, మేజర్ న్యూస్ :** జలదంకి ప్రాథమిక వైద్యశాలపై అన్ని అసత్య ఆరోపణలు కొందరు సృష్టించారని అధికారులు, ఎమ్మెల్యే తనిఖీలు నిర్వహించారని ఎక్కడ కూడా లోపాలు లేవని సంతృప్తి వ్యక్తం చేశారని రోగులకు అంకిత భావంతో వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇటీవల పీహెచ్సీని సందర్శించిన ఎమ్మెల్యే.. తాము చేస్తున్న సేవలను గుర్తించారని, అండగా ఉంటామంటూ ఎమ్మెల్యే భరోసా ఇచ్చారన్నారు. అలాంటి మాపై కొందరు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, కేవలం ఫ్రీజర్ బాక్స్‌ను పీహెచ్సీలో పెట్టుకొనీయకపోవడం వల్ల తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జలదంకి పీహెచ్సీలో డాక్టర్లు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైద్యశాలకు గర్భిణీ స్త్రీలు, వ్యాధిగ్రస్తులు వస్తుంటారని, ఈ బాక్స్‌ను చూస్తే వారు అభద్రతా భావానికి లోనవుతారన్నారు. అందువలనే తాము ఫ్రీజర్ బాక్స్‌ని హాస్పిటల్‌లో ఉంచవద్దని చెప్పామన్నారు. జలదంకి పీహెచ్సీలో ల్యాబ్ టెక్నీషియన్ విధులు సక్రమంగా నిర్వహించకపోవడంతో అతనిని డీఎంహెచ్వోకు సరెండర్ చేశామని తెలిపారు. కొంత మంది ల్యాబ్ టెక్నీషియన్‌కు శాలరీ ఇవ్వలేదని తనపై ఆరోపణలు చేశారన్నారు. విధులు సక్రమంగా నిర్వహించకపోవడంతోనే చర్యలు తీసుకున్నానని, అసత్య ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. హాస్పిటల్లో పనిచేసే ప్రతి ఒక్కరూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పీహెచ్ఓ సోమేశ్వర రావు, హరిప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


డాక్టర్ శ్రీనివాసులు

# ఫోర్జరీ కేసులో బొబ్బల పేరు

**బొబ్బల శ్రీనివాస్ యాదవ్ అరెస్టుకు రంగం సిద్ధం**

**సాంకేతిక ఆధారంగా హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తింపు**



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర కార్పొరేషన్‌లో చోటు చేసుకున్న ఫోర్జరీ కేసు దర్యాప్తు కీలక ఘట్టానికి చేరుకుంది. ఈ కేసులో మేయర్ భర్త పొట్లూరి జయవర్ధన్‌తో పాటు పలువురు టౌన్ ప్లానింగ్, సచివాలయ సిబ్బందిని ఇప్పటికే అరెస్టు చేసిన సంఘటన విదితమే. అయితే అరెస్టు అయిన నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ కేసులో కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్‌ను నిందితుడిగా చేర్చినట్లు సమాచారం. అలాగే షిఫ్ట్ ఆపరేటర్లు పోస్టులు అమ్ముకున్నట్లు కూడా పలువురు బాధితులు గతంలో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆయనను అరెస్టు చేసేందుకు పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నారు. గత కొంతకాలంగా బొబ్బల శ్రీనివాస్ యాదవ్ నెల్లూరులో లేకుండా వేరే ప్రాంతాల్లో ఉన్నట్లు పోలీస్ అధికారులు భావిస్తున్నారు. ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ చేసినట్లు సమాచారం. అయితే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని ఆయన హైదరాబాదులో ఉన్నట్లు విశ్వసనీయంగా తెలియడంతో పోలీస్ అధికారులు అక్కడ ముమ్మర సోదాలు చేస్తున్నారు. ఫోర్జరీ కేసుకు సంబంధించి ఇప్పటికే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. అన్నీ సవ్యంగా జరిగితే పోలీసు బృందాలు ఆయనను అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.

# కూటమి ప్రభుత్వంలో ప్రశాంతంగా గ్రామాలు

*(మొదటి పేజీ తరువాయి)*

పాలనలో రాష్టం సుభిక్షంగా ఉందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. ఇటు రాష్టంలోనూ అటు కేంద్రంలోను ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో కేంద్రం నుంచి నిధులు పుష్కలంగా వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి సంబంధించి చేయాల్సిన పనులను గుర్తించేందుకు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ గ్రామసభలు నిర్వహించారన్నారు.

**మాజీ ఎమ్మెల్యే అవినీతి ఎంతో..**

అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. షాడోల ద్వారా అక్రమ ఇసుక, గ్రావెల్ దందాలు చేయిస్తూ కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు దండుకునే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి మాజీ అయ్యాక పిచ్చెక్కి ప్రవర్తిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ కరపత్రాన్ని అడ్డం పెట్టుకొని తప్పుడు రాతలు రాయిస్తే కోవూరు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి ఏయే రియల్టర్ల వద్ద నుంచి ఎంత మొత్తం వసూలు చేశారో చిట్టా అంతా తన వద్ద ఉందన్నారు. పనులు చేయకముందే మలిదేవి డ్రైన్ కాంట్రాక్టర్ వద్ద తీసుకున్న అమౌంట్ ఎంతో.. మైపాడు ఫోర్‌లైన్ రోడ్డు కాంట్రాక్టర్ వద్ద వసూలు చేసిన మొత్తమెంతో ఆ కాంట్రాక్టర్ల చేతే చెప్పిస్తానన్నారు. తన మంచితనాన్ని చేతకానితనంగా పరిగణించవద్దని హితవు పలికారు. తెలుగుదేశం పార్టీలోని కొత్త, పాత నాయకుల మధ్య సమన్వయం కోసమే మండలాల వారీగా ఇంచార్జిలను నియమించామని, వారిని అనవసరంగా నిందించడం తగదని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. ప్రజాసేవ చేసేందుకు మాత్రమే రాజకీయాలలోకి వచ్చామని, అడ్డగోలు సంపాదన కోసం రాలేదన్నారు. కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఇంచార్జులుగా తన మనుషులు ఒక్క రూపాయి అవినీతికి పాల్పడినట్లు నిరూపించగలవా ! అని మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సవాల్ విసిరారు. కోవూరు పరిసరాల్లో మురుగు కాలువల్లో గత 30 ఏళ్లుగా మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కనీసం పూడికలు తీయించారా.. అని ఆమె ప్రశ్నించారు. ప్రసన్న కుమార్ రెడ్డి అవినీతి భరించలేకే కోవూరు నియోజకవర్గ ప్రజలు తనను 54 వేల ఓట్ల పైచిలుకు మెజారిటీతో గెలిపించారన్నారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ఖజానా ఖాళీ అయినా.. సీఎం చంద్రబాబు సమర్థులు కాబట్టి సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్న చంద్రబాబు నాయుడుకి అండగా నిలవాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ప్రజలను కోరారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు ఎంవి శేషయ్య, బత్తుల హరికృష్ణ, మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్ శ్రీదేవి, స్థానిక టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ చిరమన ఆంజనేయులు, జొన్నలగడ్డ శివప్రసాద్, రాజేశ్వరమ్మ, హరనాద్, తాల్లస్వామి, ప్రభాకర్, చిరమన వంశి, కంచర్ల మురళి చౌదరి, వెంకటేశ్వర్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ లో విద్యార్థులు విజయం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో విజయదుందుభి మోగించారు. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి రైఫైల్ షూటింగ్ పోటీలలో స్కూల్‌కి చెందిన 7గురు విద్యార్థులు టీవీఎస్ సాకేత్, పి.జ్యోతిరదిత్య, సివిఎస్ మనమంత్, షేక్ మీర్, బి.శ్రీకర్, ఎంవి సుజల్ నిశాంత్ ఆయుష్ ఠాకూర్ రాష్ట్ర స్థాయి రైఫైల్ షూటింగ్ పోటీలకు అర్హత సాధించారని తెలిపారు. జిల్లా స్థాయి అండర్ -14 తైక్వాండ్ సెలక్షన్ పోటీలలో పాఠశాలకి విద్యార్థిని లాస్య ప్రియ జిల్లా స్థాయి లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది అని తెలిపారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలకు కూడా సమాన అవకాశాలు ఇస్తు విద్యార్థులలో క్రీడా నైపుణ్యం పెంచుతూ, శారీరక మానసిక బలాన్ని నింపుతూ అన్నీ రంగాలలో ముందుంటామని చెప్పారు. సరైనటువంటి శిక్షకుల ఏర్పాటుతో రాష్ట్ర స్థాయిలోనే కాదు జాతీయ స్థాయిలో విద్యార్థులు పాల్గొనాలి అనేదే లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. అదాని పాఠశాల విద్యార్థులు చదువుతో పాటుగా, క్రీడల్లో కూడా అద్భుత విజయాలు సాధించడం గర్వంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల క్రీడా ఉపాధ్యాయులకు పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు కు సహోపాధ్యాయ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ హెడ్ రాబిన్, కో ఆర్డినేటర్‌లు సుమన్, దేవకీ, ఉష తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థుల రక్తదానం



**కావలి, మేజర్‌న్యూస్ :** జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా శ్రీచైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులు రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పీవీ సాయితేజ ఆధ్వర్యంలో 25 మంది రక్తదానం చేశారు. ఈ శిబిరంలో సాయితేజ 15వ సారి రక్తదానం చేసి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడుతూ.. జాతీయ రక్తదాన దినోత్సవాలను అక్టోబర్ నెల మొత్తం నిర్వహిస్తామని అన్నారు. అక్టోబర్ 3వ తేదీ జిల్లా స్థాయిలో అత్యధికంగా రక్తదాతలను సమీకరించిన మోటివేటర్లను సత్కరించే కార్యక్రమం నెల్లూరులో జరుగుతుందని, తదుపరి పట్టణ మండల స్థాయిలలో మోటివేటర్ల అభినందన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, ప్రతీ విద్యాసంస్థలో రక్తదానంపై అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థి దశలోనే రక్తదానంపై అవగాహన కల్పించడం ద్వారా రక్తకొరతను నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రణాళిక ప్రకారం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తామని పేర్కొన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ జానకిరామ్ అభినందనలు తెలిపారు.

# ఘనంగా తీర్థాలో ముందస్తు దసరా వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక మనుము సిద్ధి నగర్‌లోని డాక్టర్ కిషోర్ రత్నం తీర్థా చిల్డ్రన్స్ హోమ్ స్కూల్లో, దసరా పండుగ ముందస్తు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్, ఏవో తుహీన, కాసింల ఆధ్వర్యంలో వేడుకను కన్నుల పండువగా నిర్వహించారు. దసరా పండుగ ప్రాధాన్యత, విశిష్టత, చరిత్రపై విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా అమ్మవారి వేషధారణలో విద్యార్థి, విద్యార్థినిలు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అబ్బురపరిచాయి. తొలుత అమ్మవారి విగ్రహానికి పూలమాల వేసి పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. సంస్కృతి, సాంప్రదాయాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే పండుగల విశిష్టతను విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. విద్యతోపాటు విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటూ మానసిక వికాసాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ స్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముగిసిన మద్యం దుకాణాల గడువు

## ఆందోళనలో వైన్ షాప్ సిబ్బంది



**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మద్యం దుకాణాల నూతన పాలసీ అమలు కావడంతో పాత పాలసీకి స్వస్తి పలికారు. ఈ నేపధ్యంలో ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బంది తాము పనిచేసిన కాలానికి వేతనాల చెల్లింపులలో ఇటు ప్రభుత్వం ద్వారా అటు ఏజెన్సీల ద్వారా స్పష్టమైన హామీ రాకపోవడంతో దుకాణాల సిబ్బంది మంగళవారం కొంత సమయం దుకాణాలను బంద్ చేశారు. ఎక్సైజ్ శాఖ ఒత్తిడితో బలవంతంగా తిరిగి సిబ్బంది దుకాణాలను తెరిచి విధులలో పాల్గొన్నారు. దుకాణాలు మూసివేయడంతో మద్యానికి అలవాటు పడిన పలువురు ఆయా షాపుల వద్ద దిగాలుగా కనిపించారు. దుకాణాలు తెరవడంతో వారి ముఖాలలో చిరునవ్వు కనిపించింది. మద్యం దుకాణాల నిర్వహణ ఉద్యోగులకు ప్రభుత్వం ద్వారా స్పష్టమైన హామీ కోసం సిబ్బంది ఎదురుచూస్తున్నారు. అసలే జీతాలలో పిఎఫ్ లో చాలా అవకాశాలు జరిగాయి. వైన్ షాప్ సిబ్బంది ఉద్యోగ భద్రత లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో బలవంతంగా పని చేయించడంలో ఇష్టం లేక సతమతమవుతున్నారు.

## 23వ వార్డులు ఎన్టీఆర్ భరోసాపెన్షన్ పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలో 23వ వార్డులో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలకు ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ విధానాన్ని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి సూచనల మేరకు మంగళవారం 23వ వార్డులు వాటి ఇంచార్జ్‌అలా శ్రీను ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 100రోజుల్లో ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలలో కొన్ని పూర్తి చేశారని ఇంకా త్వరలోనే మరికొన్ని పథకాలను అమలు చేయుచున్నట్లు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అప్పల కళ్యాణి చక్రవర్తి, వనంశెట్టి చంద్రశేఖర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కొండ్రెడ్డి జన్మదిన వేడుకలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఆదాల ప్రభాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. రంగన్న జన్మదిన సందర్భంగా ఆదాల క్యాంపు కార్యాలయంలో సందడి నెలకొంది. నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డికు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యని కలిసిన మాలేపాటి



**కావలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పులిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్యని మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. రాజకీయాల గురించి కొంతసేపు చర్చించుకున్నారు. పాత పరిచయాలను దృష్టిలో ఉంచుకొని తమ అనుభవాలను పంచుకున్నారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మనవ రవిచంద్ర కూడా ఉన్నారు.

## మర్రిపాడులో మద్యం దుకాణం మూత

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడులో మంగళవారం మద్యం దుకాణం మూతబడింది. ప్రభుత్వానికి సంబంధించిన మద్యం దుకాణాలు మోతవేసి కొత్త విధానాన్ని తీసుకొస్తున్న కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని మద్యం దుకాణంలో పనిచేసే సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా తాము దుకాణంలో పనిచేసి నేడు తొలగించి పంపిస్తామంటే ఎలా అని ప్రశ్నించారు. మద్యం దుకాణం మూతతో మద్యం ప్రియులు ఇబ్బందులు పడక తప్పలేదు.

# భక్తిశ్రద్ధలతో తహలీల్ ఫాతేహ





**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని శ్రీ హజరత్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ వారి 251వ ఉరుసు గంధ మహోత్సవాల్లో భాగంగా మంగళవారం తహలీల్ ఫాతేహ కార్యక్రమాలతో గంధ మహోత్సవాలు ముగిశాయి. రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డు దర్గా ఈవో షేక్ మహమ్మద్ హుస్సేన్ పర్యవేక్షణలో మూడు రోజులపాటు శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి గంధ మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం దర్గా సజ్జాదా నషీన్ ఎస్‌జిఎన్ హాఫీజ్ పాషా ఇంటి నుంచి గంధం గలేఫ్ వస్త్రాలు పూల దుప్పట్లు దర్గాకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా దర్గాకు పడమర వైపున తహలీల్ ఫాతేహ చదివింపులు కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఫకీర్ల జరాబులు విన్యాసాలు ఖత్మే ఖురాన్ చదివింపులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక సలాములు కీర్తనలు గావించారు. అలాగే హాఫీజ్ పాషా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం దర్గా లోపల ఉన్న ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధులపై గలేఫ్ వస్త్రాలు పూల దుప్పట్లు ఉంచి గంధం పూసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు భక్తులకు ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డుదర్గా ఈవో షేక్ మహమ్మద్ హుస్సేన్ ఏఈవో షేక్ షరీఫ్ సజ్జాదా నషీన్ కుమారుడు జునైద్ పాషా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు డీఎస్పీ వేణుగోపాల్ సంఘం సీఐ వేమారెడ్డి కావలి సీఐ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఏఎస్పేట ఎస్ఐ ఏ.సైదులు ఆధ్వర్యంలో ఎలాంటి సంఘటనలో జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే గందోత్సవాలకు వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి గంధం అందే విధంగా దర్గా ఆవరణలోని వక్ఫ్ బోర్డు కార్యాలయం వద్ద ఈవో మహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో గంధం పంపిణీ చేశారు గంధం ప్రతి ఒక్కరికి అందడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

**జపమాల ప్రదర్శన :** ఏఎస్ పేట లోని శ్రీ హజరత్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ వారి గంధ మహోత్సవాల్లో భాగంగా స్వామివారి జపమాలను ప్రదర్శించారు వక్ఫ్ బోర్డు దర్గా ఈవో మహమ్మద్ హుస్సేన్ పర్యవేక్షణలో దర్గా సజ్జాదా నషీన్ కుమారుడు జునైద్ పాషా ఆధ్వర్యంలో స్వామివారి జపమాలను ప్రదర్శన ఉంచారు. ఏడాదికి ఒకసారి జరిగే గంధ మహోత్సవాలకు ఈ జపమాలను ప్రదర్శనకు ఉంచడంతో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి జపమాలను చూసి తరించేందుకు వచ్చారు. భక్తిశ్రద్ధలతో స్వామివారి జపమాలను తాకి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా చిరాగా ఉత్సవం



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట లోని శ్రీ హజరత్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ వారి 251వ ఉరుసు గంధ మహోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి చిరాగా (దీపాలంకరణ) ఉత్సవం ఘనంగా నిర్వహించారు. వక్ఫ్ బోర్డు దర్గా ఈవో మహమ్మద్ హుస్సేన్ పర్యవేక్షణలో దర్గా సజ్జాదా నషీన్ ఎస్‌జిఎన్ హాఫీజ్ పాషా ఆధ్వర్యంలో చిరాగా ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా తూర్పు వైపున దీపాలను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు సలాములు గావించారు. అలాగే దర్గా ప్రాంగణంలోని కోనేరు చుట్టూ దర్గా ఈవో పర్యవేక్షణలో దీపాలను వెలిగించారు అనంతరం భక్తులు దర్గా చుట్టూ దీపాలను వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో 98 శాతం పింఛన్లు పంపిణీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలంలో సచివాలయ సిబ్బంది మంగళవారం 98 శాతం పెన్షన్స్ పంపిణీ పూర్తిచేశారని ఎంపీడీఓ సి.శ్రీనివాసులు తెలిపారు. మండలంలో 4976 పెన్షన్లకు గాను దాదాపు 98 శాతం పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని మధ్యాహ్నం లోగా అధిక శాతం పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన సచివాలయ సిబ్బందిని కార్యదర్శులను సంబంధిత స్పెషల ఆఫీసర్లు ను ఆయన అభినందించారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పంటల పరిశీలన




**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంటపాడు మండలంలోని తూర్పు బోయమడుగుల, గువ్వాడి గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవికుమార్, అనుబంధ శాఖల సిబ్బంది రైతులతో కలిసి పలు పంటలను పరిశీలించి పురుగులు, తెగుళ్ల పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.. వరిలో ఉల్లి కోడు సమస్య నివారణకు ఒక సెంటు నారుమడిలో 160 గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలను విత్తిన పది రోజులలోపు వేసుకోవాలని తెలియజేశారు. వరిలో కాండం తొలిచే పురుగు నివారణకు పంట చిరు పొట్ట దశలో ఎకరాకు 8కిలోల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లేదా 4 కిలోల క్లోరంట్రీనిలిప్రోల్ గుళికలు చల్లుకోవాలిని, వరి పంటపై సుడోమోనాస్ అనే జీవ శిలీంధ్ర నాశనిని పిచికారి చేసుకున్నట్లయితే తెగుళ్ళ సమస్యలు ఉండవని తెలిపారు. బత్తాయి పంటలో సూక్ష్మదాతు లోప సవరణకు ఫార్ములా 4 లేదా ఫార్ములా 6 అనే మందును పిచికారి చేసుకున్నట్లయితే పంట ఆరోగ్యంగా ఉండి అధిక దిగుబడులను ఆశించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది హజరతయ్యా, వ్యవసాయ సహాయకులు పవన్ కుమార్, ఆదిత్య, పశు సంవర్ధక శాఖ సహాయకులు బాబురావు, మస్తాన్, ఇరు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట సముద్ర తీరాన మంగళవారం నెల్లూరు యువకేంద్ర ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ ఓట్టూరు ఆదర్శ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు ఖాదరభి, రహీం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ఆలీం, గుడ్ మెన్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి బ్రహ్మయ్య, సంయుక్తంగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి ఏ.మహేంద్ర పాల్గొని ఆయన మాట్లాడుతూ.. స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా స్వచ్ఛతాహి సేవ 2024 అనే కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి. స్వచ్ఛభావ్ స్వచ్ఛత సంస్కార స్వచ్ఛత నినాదంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణతోనే స్వచ్ఛ గ్రామాలు రూపుదిద్దుకుంటున్నాయని, అలాగే మహాత్మా గాంధీ నినాదంతో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు మహాత్మా గాంధీ జయంతి వేడుకల సందర్భంగా ప్రతి పంచాయతీలో స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్ ప్రారంభించి 10 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా స్వచ్ఛభారత్ దివస్‌ను చేస్తున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## చెప్పిన మాట ప్రకారం పింఛన్లు ఇస్తున్నాం

### తిరుపతి పార్లమెంటు టీడీపీ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం పింఛన్ సొమ్ములు పెంచి పంపిణీ చేస్తున్నారని తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ అన్నారు. మంగళవారం ఆయన పార్టీ కార్యకర్తలు అధికారులతో కలిసి పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 125 బూత్ నెంబర్ నుంచి 129 బూత్ నెంబర్ వరకు సామాజిక పింఛన్లు ఇచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రావు శర్మ, దాసరి శ్రీనివాసులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేశారు. అనంతరం గౌరవాధ్యక్షులు కొత్తపల్లి మాట్లాడారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేస్తుందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పారదర్శకత ప్రణాళికబద్ధంగా పింఛన్ సొమ్మును ఇస్తున్నామని ఆయన తెలిపారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలన్నదే పవన్ ఉద్దేశం

**- నూనె మల్లికార్జున యాదవ్**

**నెల్లూరు (జడ్పీ), మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ధర్మాన్ని రక్షించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన పశ్చాత్తాపదీక్ష ప్రజల నుంచి అనుహ్య స్పందన లభిస్తుందని జిల్లా జనసేన సీనియర్ నేత నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. మంగళవారం పశ్చాతాప దీక్షకు సంఘీభావంగా నెల్లూరు మాగుంట లేఅవుట్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో శాంతి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ చేపట్టిన పశ్చాతాప దీక్షలో భాగంగా జనసేన జాతీయ మీడియా కన్వీనర్ టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ సూచనలతో జిల్లావ్యాప్తంగా తమ పార్టీ కార్యకర్తలు నాయకులు, వీర మహిళలు నేడు శాంతి హోమంలో పాల్గొని నమో నారాయణ అంటూ ధర్మో రక్షిత రక్షితః ధర్మాన్ని మనం కాపాడితే ఆ ధర్మం మనల్ని కాపాడుతుందని అనే ఉద్దేశంతో పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షకు అనుహ్య స్పందన లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. అందరూ



ఐకమత్యంతో ధర్మం కోసం న్యాయం కోసం రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సంకల్పించి స్వచ్ఛందంగా ఇన్ని దైవ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు గునుకుల కిషోర్, వీర మహిళలు జన సైనికులు పాల్గొన్నారు.

# కావలి ఏరియా వైద్యశాలలో రక్తదాన శిబిరం



**కావలి, మేజర్‌న్యూస్ :** జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా మంగళవారం కావలి ఏరియా వైద్యశాలలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం స్వచ్ఛందంగా యువత ముందుకు వచ్చి రక్తదానం చేశారు. కావలి ఏరియా వైద్యశాలలో అనేకసార్లు రక్తదాన శిబిరం నిర్వహించినందుకు కాలేజీలో యువత ఒక రక్త దానం మీద అవగాహన సదస్సును నిర్వహించారు. స్వచ్ఛందంగా అనేకసార్లు రక్తదానం చేసిన యువకులను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రక్తదానం వలన ఒకని ప్రాణం కాపాడుతుందని, అలాగే గర్భిణీలకు, ప్రమాదాలకు గురైన వ్యక్తులకు అత్యవసరంగా రక్తం రక్తాన్ని అందించడం ఒకరి నిండు ప్రాణాన్ని కాపాడి, వారి జీవితంలో వెలుగును నింపడం ఎంత గొప్ప కార్యమని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించిన వి సేవా ఫౌండేషన్ ఫౌండర్ వినయ్ కుమార్, సార్వస్వచ్ఛంద సేవ సంస్థ సూపర్వైజర్ బెనోమి, ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ బొప్పా సాయిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైద్యశాల సూపరిడెంట్ పద్మావతి, ఆర్ఎం ఓ.ప్రమీల బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ విజయవాణి, డాక్టర్ మాల్యాద్రి డాక్టర్ రోహిత్, డాక్టర్ చైతన్య, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నాగ భార్గవి, కమిటీ డైరెక్టర్స్ రామకృష్ణ, నాగలక్ష్మి, శివ సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్లంటి, గొల్లకందుకూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం వెల్లంటి, గొల్ల కందుకూరు గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రైతులకు వరి సాగులో పలు సలహాలు సూచనలు అందించడం జరిగింది.రాబోయే రబీ సీజనుకు సంబంధించి వరిలో మేలైన, అధిక దిగుబడి రకాలను గురించి రైతులకు వివరించారు. బీపీటీ 5204 వరి రకం సాగు చేయదలచిన రైతులు అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15 మధ్య నార్లు పోసుకోవాలని, ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 1638 రకాలు సాగుచేయదలచిన రైతులు నవంబర్ 15వ తేదీ తర్వాత నార్లు పోసుకోవడం వలన అధిక దిగుబడులు పొందవచ్చునని తెలియజేశారు. తదుపరి మండల వ్యవసాయధికారి ఎస్వి నాగమోహన్ మాట్లాడుతూ.. వరిలో సూక్ష్మ పోషకాల ఆవశ్యకతను, సూక్ష్మ పోషక లోప




నివారణ చర్యలను వివరించారు. అనంతరం రైతులతో కలిసి గ్రామంలో సాగుచేస్తున్న ప్రతి పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు శాంతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పవన్ ఆదేశాల మేరకు ఓం నమో నారాయణ మంత్ర పఠనం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ వ్యవస్థాపకులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కప్పల దొరువు వెంకటేశ్వర స్వామి ఆలయం నందు ఓం నమో నారాయణ మంత్ర పఠనం జరిగింది. మంగళవారం ఆ పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుమల శ్రీవారి అత్యంత ప్రీతికరమైన ప్రతిష్టగాంచిన ప్రపంచ ప్రఖ్యాతగాంచిన శ్రీవారి లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీకి ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో ఆయన వెంట నడుస్తూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. స్వామివారి మంత్ర పఠనంతోపాటు వచ్చే భక్తులకి ప్రసాదం అందించే విధంగా కార్యక్రమాన్ని కొనసాగించడం జరిగింది. కప్పలదొరువు స్కూల్ నందు పిల్లలకి ప్రసాదాన్ని పంచిపెట్టడం తోపాటు సనాతన ధర్మం యొక్క గొప్పతనాన్ని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మినేనివాణి భవాని నాయుడు స్థానిక మండల నాయకులు బోలా అశోక్, సుమన్ రహమాన్, చిన్న, కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు బొబ్బేపల్లి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్‌గా హేమంత్ కుమార్ బాధ్యతలు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** వరికుంట పాడు మండల నూతన తహసిల్దార్‌గా మంగళవారం పసుపులేటి హేమంత్ కుమార్ మండల తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది నూతన తహశీల్దార్‌కు ఘనంగా స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా తహసీల్దార్ పి.హేమంత్ కుమార్ మాట్లాడుతూ.. మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. మండల ప్రజలు ఏ సమస్య ఉన్న నేరుగా తనను కలవవచ్చని ఆయన సూచించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని తహసిల్దార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సిహెచ్ చెంచయ్య, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ నరసారెడ్డి, వీఆర్వోలు శేషారెడ్డి, ఆంటోనీ బాబు, మురళి, నారాయణ, చెన్నకేశవులు, సర్వేలు టి.జాషువా, జి.కొండయ్యలు పాల్గొన్నారు.

## తెల్లవారుజామున నుంచే పింఛన్లు పంపిణీ



**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** సీతారామపురం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకులు దేవర వెంకటేశ్వర్లు, పిడుగు రమేష్, బండి రవికుమార్ యాదవ్, ఆధ్వర్యంలో మంగళవారం సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని, ఒకటో తారీకు రాగానే ఇంటింటికి వెళ్లి పండుగ వాతావరణంలో పింఛన్లు ప్రతి ఒక్కరికి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఉదయగిరి సభ్యులు కాకర్ల సురేష్ సూచన మేరకు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం పాల్గొని గడప గడపకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని గుర్తు చేశారు. ఇది ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు.

## ఒక్క రోజులోనే పింఛన్ పంపిణీ



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఒక్క రోజులోనే పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్ అన్నారు. మండల కేంద్రమైన కనియంపాడు గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో మల్లికార్జున, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, ఈఓఎల్ కంచుపాటి స్వప్నలు అవ్వ, తాతలకు ప్రతి ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ.. దేశంలోనే మొదటిసారిగా వృద్ధులు, వితంతువులు, వికలాంగులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆలోచన చేసి వారికోసం 30 రూపాయలతో పింఛన్లు ప్రవేశపెట్టిన దిగంతనేత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కొనియాడారు. ఆయన అడుగుజాడల్లోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అవ్వ, తాతలకు ఇచ్చిన మాట ప్రకారం ఈ వందరోజుల పాలనలో రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న పింఛన్ మొత్తాన్ని ప్రతి నెల మొదటి తారీఖున ప్రతి ఇంటింటికి పంపించి అవ్వ తాతల కళ్ళల్లో ఆనందం చూడాలని పరితపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అని అన్నారు.

# ప్రజల గుండెల్లో నిలిచిపోయిన వ్యక్తి సీఎం చంద్రబాబు



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోనే పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని అన్నారు. మండల కేంద్రమైన వరికుంట పాడు గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఇన్‌చార్జ్ ఎంపీడీవో మల్లికార్జున, బూత్ ఇన్‌చార్జ్ పోద మాధవ, సచివాలయ సిబ్బంది పాల్గొని తెల్లవారుజాము నుండి ప్రతి ఇంటింటికి తిరుగుతూ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బూత్ ఇన్‌చార్జ్ పోద మాధవ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్లను ప్రతి నెల ఒకటో తేదీన వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు, ఇతర పింఛన్లను పంపిణీ చేస్తూ ప్రజల ఆదరభిమానాలు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు నల్లగొర్ల వెంగళరావు, సుంకర రాధాకృష్ణ, అంద్రా నాగిరెడ్డి, అంద్రా శివరామిరెడ్డి, షేక్. పేరయ్య, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ : తిరువీధి ప్రసాద్



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రతినెలా ఒకటవ తేదీన పంపిణీ చేస్తున్న పింఛన్ల కార్య క్రమంలో భాగంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం 20వ వార్డులో ఆర్యవైశ్య నాయకులు తిరువీధి ప్రసాద్ ఉదయాన్నే లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరువీధి ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న వివిధ రకాల పెన్షన్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి అందజేస్తుంటే ప్రతి ఒక్కరూ కూడా చాలా ఆనందం వ్యక్తం చేస్తున్నారని గతంలో వాలెంటర్ల ద్వారా కూడా ఇంత తొందరగా లబ్ధిదారులకు పెన్షన్లు ఇచ్చేవారు కాదని తెలిపారు. ఎంత పెద్ద వరదలు వచ్చిన పెన్షన్లు ఏ మాత్రం లేటు చేయకుండా ఎప్పటిలాగే 1వ తేదీన పంపిణీ చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అలాగే ఇంత ఉదయాన్నే తెల్లవారు జామునే లబ్ధిదారులకు మా చేతుల మీదుగా పెన్షన్లు అందించే అవకాశాన్ని ఇచ్చిన మా అధినాయకుడు కావలి ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డికి ఎంతో రుణపడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# మీరు ఒక్కరు చేసే రక్తదానం మరో ముగ్గురికి ప్రాణదానం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నందు సింహపురి సోషల్ సర్వీస్ ఫౌండర్ షేక్ నాయమతుల్లా ఆధ్వర్యంలో అనరోగ్యంతో అత్యవసర పరిస్థితుల్లో ఉన్న పేషంట్స్‌కి 5 యూనిట్లు రక్తాన్ని లైవ్‌లో అందించారు. ఈ సందర్భంగా సింహపురి సోషల్ సర్వీస్ ఫౌండర్ షేక్ నాయమతుల్లా మాట్లాడుతూ.. అక్టోబర్ 1 జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా నగరం నందు గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద మహిళకు అత్యవసరం రక్తం అవసరం అవగా రెండు యూనిట్లు లైవ్లో అందించటం జరిగింది. అదేవిధంగా ప్రైవేట్ హాస్పిటల్ నందు బి పాజిటివ్ రెండు యూనిట్లు అవసరం అవ్వగా వెంటనే స్పందించి లైవ్‌లో వారికి కూడా అందించడం జరిగింది. సమాజంలో ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేసి మరో ముగ్గురు ప్రాణలను కాపాడాలని తెలిపారు. మా సంస్థ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు కూడా చేస్తూ ప్రజలు మనల్ని పొందుతూ కొనసాగుతుందని తెలియజేశారు. అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం అవ్వగా వెంటనే స్పందించిన సింహపురి సోషల్ సర్వీస్ సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాధితుల కుటుంబాలు అభినందనలు తెలిపారు.

# విద్యుత్ ఘాతంతో పశువులు మృతి

## మూడున్నర లక్ష ఆస్తి నష్టం



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో రైతు చెన్ను పిచ్చిరెడ్డికి చెందిన నాలుగు పశువులు విద్యుత్ ఘాతానికి భలే మృతి చెందాయి. దీంతో ఆ రైతుకు మూడున్నర లక్ష ఆస్తి నష్టం వాటిల్లింది. గ్రామ సమీపంలో ఉన్న నల్లమారు శ్రీనివాసులు రెడ్డి పొలంలోకి మేత కోసం వెళ్ళాయి. దీంతో ఆ పొలంలో ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ను డైలీ అక్కడికక్కడే మృతి చెందాయి. ఆ ట్రాన్స్‌ఫార్మర్ అతి కింది స్థాయిలో ఉన్నందున ఈ ప్రమాదం సంభవించిందని రైతు గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికీ పశువుల మీదే ఆధారపడి జీవనం సాగిస్తున్న బుచ్చిరెడ్డికి కలలు ఎదుటే పశువులు మృతి చెందడంతో ఆయన ఆవేదనకు అంతులేకుండా పోయింది. మరొక నెల రెండు నెలల్లో రెండు పశువులు ఈత ఈయనే పరిస్థితి ఉందని ఆ పాడితోనే తాను జీవనం సాగించాలని ఆవేదన వ్యక్తపరిచాడు. కావున సంబంధిత అధికారులు పాలకులు పట్టించుకోని తమకు న్యాయం చేయవలసిందిగా రైతు పిచ్చిరెడ్డి కోరాడు.

## రాష్ట్రకబడ్డీ పోటీలకు ఎంపికైన బట్టేపాడు విద్యార్థినిలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బట్టేపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినిలు జిల్లాస్థాయి కబడ్డి పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నెల్లూరులోని ఏసిసుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో బట్టేపాడు ఉన్నత పాఠశాలకు చెందిన సిహెచ్ రమ అండర్-17 విభాగంలో, షేక్ హసీనా అండర్-14 విభాగంలో విజేతలుగా నిలిచారు. వారు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెలలో విజయవాడలో జరిగే రాష్ట్ర పోటీల్లో వారు పాల్గొననున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థినిలు రమా, హసీనాలను ప్రధానోపాధ్యాయుడు ఇ.పెంచలయ్య, పీడీ వెంకటకృష్ణయ్యలు అభినందించారు. రాష్ట్ర స్థాయిలో కూడా విజేతలుగా నిలవాలని వారు ఆకాంక్షించి ఆ విద్యార్థినిలను దీవించారు.

# అబ్దుల్ అజీజ్‌కు క్యాబినెట్ హోదా

### గత వైసీపీ ప్రభుత్వంలో వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌కు క్యాబినెట్ హోదా

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ కు క్యాబినెట్ హెూదా కల్పించారు. అదే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. నూతనంగా ఆంధ్ర రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్‌గా ప్రకటింపబడ్డ నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌కు 2+2 గన్ మ్యాన్‌లతో క్యాబినెట్ హెూదా ఇవ్వనుంది.

# బీసీల్లారా ఏకం కండి

### మనకు జరుతున్న రాజకీయ అన్యాయాన్ని పసిగట్టండి



**నెల్లూరు (సిటీ), మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ఈరోజున రాజకీయం ఎలా ఉందంటే రెండు కులాలు, నాలుగు పార్టీలు, రెండు పేపర్లు, నాలుగు న్యూస్ ఛానెళ్లు డైవర్ట్ పొలటిక్స్ చుట్టూ తిరుగుతుంది. 1952 నుంచి 2024 వరకు 16 సార్లు ఎన్నికలు జరిగితే 2902 ఎమ్మెలకు గాను దాదాపుగా 1207 మంది రెడ్లు, కమ్మలు ఎమ్మెల్యేలు అయ్యారు! అంటే సంగ భాగం ఇంతకన్న దుర్మార్గం ఉందా రాష్ట్రము మొత్తం మీద 6శాతం ఉన్నవాళ్లు సంగభాగం రాజకీయ దోపిడీ చేస్తు రాష్ట్రములో ఉన్నా మొత్తం భూములను, సహజ సంపదను కొల్లగొట్టి వేలకోట్లు అవినీతి చేస్తూ పోలీసులకు పట్టుబడి జైళ్లకు పోయి సీఎంలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు అవుతున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు నానాటికి పేదరికము, ఆకలి, దుర్భర దారిద్ర్యం మగ్గుతు దోపిడీకి గురి అవుతున్నారు. ఇప్పటికయిన లేవండి కలిసి కుల జన గణన వైపు అడుగులు వేస్తూ రాజ్యాధికారం సాధిద్దాం అసెంబ్లీలో అడుగుపెడదాం మన అందరి బ్రతుకులు మారుద్దాం, కుల జన గణన వెంటనే జరగాలి.

## సాంకేతిక ఆవిష్కరణలపై అవగాహన ఉండాలి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** నూతన వ్యవసాయ పద్ధతులు, సాంకేతిక ఆవిష్కరణలపై రైతాంగం అవగాహన కలిగి ఉండాలని అనంతసాగరం మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని సోమశిల, పడమటి కమ్మంపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. నెల్లూరు ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివన్నారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులను అవలంబించాలని, సాంప్రదాయక ఎరువుల వాడకంతో అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. వరి, వేరుశనగ పంటలో కలుపు మందులు వాడకంపై కృషి విజ్ఞాన్ నెల్లూరు కేంద్రం డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి రైతులకు వివరించారు. సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు యోగు పెంచలయ్య, మాజీ ఎంపీటీసీ కటారి నారాయణ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరి కోదండరామ స్వామి ఆలయంలో ఈనెల 3వ తేదీ నుండి 12వతేదీ వరకు శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా ప్రతిఏటాలాగే నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మెన్, మాజీ కౌన్సిలర్ దోర్నాదుల సురేష్‌బాబు, కార్యదర్శి పొన్నూరు హజరత్తయ్య, కోశాధికారి దేవతి సుధాకర్‌రావు, సంయుక్త కార్యదర్శి గార్లపాటి సురేష్‌బాబు, ఉత్సవకమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఆర్యవైశ్యులు కుటుంబసమేతంగా హాజరుకావాలని, పట్టణంలోని అన్నివర్గాల భక్తులు హాజరై అమ్మవారి అలంకారాలను తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు. ప్రతిరోజూ మేళ తాళాలు, భాజాభజంత్రీలతో ఉత్సవాలు నిర్వహిస్తామని, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ప్రతిరోజూ ఒక్కో అలంకారంతో పూజలు నిర్వహిస్తామన్నారు. ఈనెల3వతేదీన కలశస్థాపన, భువనేశ్వరి అలంకారం, 4వతేదీన అన్నపూర్ణా అంలకారం, 5వతేదీన ధనలక్ష్మి అంలకారం, 6వతేదీన రాజరాజేశ్వరీ అలంకారం, 7వతేదీన గజలక్ష్మి అలంకారం, 8వతేదీన గాయత్రీ అలంకారం, 9వతేదీన సరస్వతీ అలంకారం (మూలానక్షత్రం), 10వతేదీన దుర్గాష్టమి దుర్గాదేవి అలంకారం, 11వతేదీన మహర్నవమి మహిషాసురమర్ధిని అలంకారం, 12వతేదీన విజయదశమి కన్యకాపరమేశ్వరి అలంకారంతో అమ్మవారికి వేదపండితుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహిస్తామని, విజయదశమి సందర్భంగా అమ్మవారికి బంగారుచీరను అలంకరిస్తామని సురేష్‌బాబు తదితరులు వివరించారు.




# గ్రామగ్రామాన, వాడవాడలా ముమ్మరంగా పెన్షన్లు పంపిణీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో, మండలంలో గ్రామగ్రామాన, వాడవాడలా మంగళవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ముమ్మరంగా నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు తదితరులతో పాటు అన్నిచోట్లా ఆయా ప్రాంతాల తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేవాలమేరకు అన్ని ప్రాంతాల్లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్షన్ మొత్తాన్ని పెంచడంతోపాటు ఇళ్ళవద్దనే లబ్దిదారులకు పంపిణీచేసేలా నిర్ణయించి కూటమి అధికారంలోకి వచ్చిన తొలినెలనుండే ఈకార్యక్రమం అమలుచేయిస్తున్నారని వారంతా ప్రజలకు తెలిపి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పర్యవేక్షించారు. ఆత్మకూరులోని 4వవార్డులో టిడిపి నాయకుడు దాసరి మధుసూధనరావు, దాసరి బాలకృష్ణ తదితరులు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని వెన్నవాడలో జనసేన నాయకుడు పసుపులేటి శ్రీరామ్, టిడిపి నాయకుడు ఏలూరు కిరణ్ తదితరులు పాల్గొన్నారు. మండల, పట్టణ, గ్రామ, వార్డు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముమ్మరంగా పాల్గొన్నారు.

## తలుపులు తెరుచుకోని మద్యం దుకాణాలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలో మంగళ వారం మద్యం దుకాణాలు తలుపులు తెరుచుకోక పోవడం తో మద్యం కోసం మందు బాబులు దుకాణాల వద్ద పడిగా పులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. గత ప్రభత్వం ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల పాలసీ సోమవారంతో ముగిసింది. ప్రస్తుత ప్రభుత్వం నూతన మద్యం పాలసీని అమల్లోకి తీసుకొచ్చింది. దీంతో దుకాణాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది దుకాణాలు తెరిచేందుకు మె ఉండికేశారు. ఉన్నతాధికారులు మాటల ద్వారా తాము దుకాణాలు తెరవమని, రాతపూర్వకంగా ఇస్తే దుకాణాలు తెరిచి మద్యం విక్రయాలు చేపడతామన్నారు. ఐదేళ్లుగా విధులు నిర్వహించిన తాము నూతన మద్యం పాలసీతో రోడ్డున పడబోతున్నామని కొందరు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. ఒకానొక దశలో కొందరు మద్యంప్రియులు దుకాణాల తాళాలు ద్వంసం చేసేందుకు యత్నించడంతోపాటు ఎక్సైజ్ కార్యాలయానికి వెళ్లి దుకాణాలను తెరవాలని నినదించారు. అనంతరం ఎక్సైజ్ అధికారులు సిబ్బంది చర్చలు జరిపి సాయంత్రం ఆరు గంటలకు మద్యం దుకాణాలు తలుపులు తెరుచుకోవడంతో మందుబాబులు మద్యం కోసం బారులుతీరారు.

## సబ్ ట్రెజరీలో రికార్డుల పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక సబ్ ట్రెజరీలో మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఖజానాధికారి గంగాద్రి రికార్డులను పరిశీలించారు. ఆయన పింఛన్లు, అడ్మినిస్ట్రేషన్లకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. కార్యాలయానికి వచ్చే పింఛన్దారులు, ఉద్యోగుల సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలన్నారు. కార్యాలయానికి వచ్చిన బిల్లులు వెంటనే క్లియర్ చేయడంతోపాటు రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్టివో సీహెచ్ మమత. సీనియర్ అకౌంటెంట్లు బొమ్మతట్టు శ్రీహరి, కిశోర్, ఆడిట్ బృంద సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇంటిపట్టునే ఉండాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** దసరా సెలవుల దృష్ట్యా విద్యార్థులు నీటి గుంటల వద్దకు వెళ్లకుండా, ఎండల్లో తిరగకుండా ఉపాధ్యాయులు ఇచ్చిన హోం వర్కును ప్రతిరోజూ చేస్తూ ఇంటిపట్టునే ఉండాలని ఎంఈవో-2 తోట శ్రీ నివాసులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బీసీ కాలనీ తెలుగు ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్బంగా విద్యార్థుల యొక్క పఠనా, అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నాగయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పంటల సాగులో రైతులు తగు సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయాధికారి ఆంజనేయులనాయక్ పేర్కొన్నారు. మంగళవారం పొలం పిలుస్తోంది. కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండాయపాళెం, ఉదయగిరిలో సాగులో ఉన్న పంటలను పరిశీలించి రైత స్రీలకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఆనంతరం రైతుసేవా కేంద్రాల్లో రైతులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే.రాజారెడ్డి ముఖ్యఅతిథిగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్వీ రమణారెడ్డి అతిథిగా విచ్చేసి ఫ్రెషర్స్ డే ఉద్దేశాన్ని గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారని తెలిపారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల డాన్సలతో, కేరింతలతో, సౌండ్ బాక్స్ ప్రతి ధ్వనులతో ఆర్ఎస్ఆర్ క్యాంపస్ మొత్తం మారుబోగినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ అండ్ ఎస్‌హెచ్ఓడి డాక్టర్ లక్ష్మి అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు తదితరులు పాల్గొని ఉత్సాహంతో, ఉల్లాసంతో విజయవంతం చేశారని తెలిపారు.

## నేడు మద్యం, మాంసం విక్రయాలు బంద్ : ఎస్ఐ



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండల పరిసర ప్రాంతాలలో రేపు అక్టోబర్ 2 గాంధీ జయంతి వేడుక సందర్భంగా మాంస విక్రయాలు, అక్రమంగా మద్యం అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని బిట్రగుంట ఎస్సై బొజ్యా నాయక్ మండల ప్రజలను హెచ్చరించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మండలంలో మాంసం విక్రయాలు అక్రమంగా మద్యం అమ్మకాలు వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు.ఎవరన్నా మాంసం విక్రయించినా లేదా అక్రమంగా మద్యం అమ్మిన చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## మురళి రెడ్డి ఆధ్వర్యంలో పింఛన్లు పంపిణీ



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** తెల్లవారుజాము నుంచే పించన్ల పంపిణీ పక్రియ ప్రారంభమైంది. పట్టణంలోని బిట్ -1 బాలాజీ నగర్ పరిధిలో సచివాలయ వెల్ఫేర్ భార్గవ్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదాల మురళీ రెడ్డి ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదాల మురళీరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వచ్చిన తరువాత అర్హత కలిగిన ప్రతిఒక్క లబ్దిదారుడికి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణి చేస్తున్నామని తెలిపారు. ఇది ప్రజాప్రభుత్వమని పేర్కొన్నారు.

## ఘనంగా ముందస్తు దసరా వేడుకలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక రవి ఇంగ్లీషు మీడియం స్కూల్ నందు ముందస్తు దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్ర మాలు నృత్య ప్రదర్శనలు రావణాసుర వద దసరా నవరాత్రులలో అమ్మవారియొక్క నవ అవతారలు తో విద్యార్థిని విద్యార్థులు చూపరులను ఆకట్టుకున్నారు. ఈరోజే దసరా అనే భావన కలిగించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్‌లు ఎన్.మహేశ్వరరావు, జి.శ్రీనివాసుల ఆధ్వర్యంలో ఈ ముందస్తు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.



# ఖాళీ ప్లాట్ల యజమానులను గుర్తించి నోటీసులు ఇవ్వండి

**▶ కమిషనర్ సూర్యతేజ**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పరిధిలోని ఖాళీ స్థలాల యజమానులను గుర్తించి పరిశుభ్రంగా ఉంచుకునేలా నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక రైల్వే ఫీడర్స్ రోడ్డు, రంగనాయకులపేట, మూలాపేట గణేష్ ఘాట్, హరనాధపురం తదితర ప్రాంతాల్లో కమిషనర్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఇంటింటి చెత్త సేకరణ సమర్ధవంతంగా నిర్వహిస్తే, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్ధాలు వేయడాన్ని ఆపగలమని వివరించారు. గణేష్ ఘాట్ వద్ద పశువులను కట్టివేయడం, పరిసరాలను అపరిశుభ్రం చేయడంపై ఫిర్యాదు అందుకున్న కమిషనర్ ఘాట్ ప్రాంగణాన్ని పరిశీలించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న స్థానికులను హెచ్చరించి, పశువులను గోశాలకు తరలించాలని వెటర్నరీ వైద్యుని ఆదేశించారు. హరనాధపురంలోని ఖాళీ ప్లాట్‌పై అందుకున్న ఫిర్యాదును కమిషనర్ నేరుగా వెళ్లి పరిశీలించారు. ప్లాట్లను పరిశుభ్రంగా వుంచుకొని వాటిని గుర్తించి యజమానులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఖాళీ ప్లాట్లలో నగర పాలక సంస్థ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక సచివాలయాలను సందర్శించి కార్యదర్శులతో మాట్లాడారు. స్థానిక సమస్యలపై త్వరితగతిన స్పందించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం 49వ డివిజనులో వృద్ధులు, వితంతువులకు సామాజిక భరోసా పెన్షన్లను కమిషనర్ అందజేశారు. స్థానిక సమస్యలను మాజీ కార్పొరేటర్ కప్పిర శ్రీనివాసులు కమిషనర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, రెవెన్యూ విభాగం అధికారి సమద్, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.




సూర్య www.suryaa.com

రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, బుచ్చి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811


# చెకుముఖి టాలెంట్‌టెస్ట్ నిర్వహణ అత్యంత ప్రయోజనకరం




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు జనవిజ్ఞానవేదిక నిర్వహించే చెకుముఖి టాలెంట్‌టెస్ట్ అత్యంత ఉపయోగకరమని ఆత్మకూరులోని బిఎస్ఆర్‌వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ షకీలా పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో మండల జనవిజ్ఞానవేదిక అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్జున, ప్రధానకార్యదర్శి మురళీకృష్ణల ఆధ్వర్యంలో ప్రతిఏటాలాగే 2024–25 చెకుముఖి మండలస్థాయి టాలెంట్‌టెస్ట్‌ను మంగళవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న డాక్టర్ షకీలా ప్రసంగిస్తూ విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసేందుకు, విద్యార్థులు పోటీపరిక్షల్లో ప్రతిభ చూపేలా అలవాటుపడేందుకు చెకుముఖి అత్యంత ఉపయోగకరమన్నారు. దశాబ్దాలతరబడి పాఠశాల, మండల, జిల్లా స్థాయిలో నిర్వహిస్తుండడం అత్యంత అభినందనీయమన్నారు. ఈపోటీల్లో ప్రభుత్వ, ప్రవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వాసిలి జెడ్పిహైస్కూలు విద్యార్థులు ప్రధమస్థానం పొందగా మహిమలూరు జెడ్పిహైస్కూల్ విద్యార్థులు ద్వితియ స్థానం పొందారు. ప్రవేటు పాఠశాల్లో గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రధమస్థానం పొందగా ప్రగతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ విద్యార్థులు ద్వితియ స్థానం పొందారు. విజేతలకు అతిథిగా హాజరైన డాక్టర్ షకీలా 6వేల రూపాయలను ప్రోత్సాహక పారితోషికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెడ్‌క్రాస్‌సొసైటి చైర్మెన్ మొహ్మద్ సాధిక్‌హుస్సేన్, గాయకుడు గద్దర్‌బాబు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మిలు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక నాయకులు, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాకు తెలియకుండానే బదిలీల ప్రక్రియ జరిగింది

**▶ జడ్పీ ఛైర్మన్ పర్సన్ ఆనం అరుణమ్మ**



**నెల్లూరు (జడ్పీ), మేజర్‌న్యూస్ :** వాడి వేడిగా మంగళవారం మీడియా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జడ్పీ ఛైర్మన్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. మాకు తెలియకుండానే మా అనుమతి లేకుండానే బదిలీల ప్రక్రియ జరిగిందన్నారు. రాజకీయ జోక్యం పై తీవ్రస్థాయిలో అరుణమ్మ విమర్శలు చేశారు. జడ్పీ సీఈవో, డిప్యూటీ సీఈవో వ్యవహార తీరుపై ఆమె ఫైర్ అయ్యారు. ఇష్టారాజ్యంగా బదిలీలు చేస్తే మేము చూస్తూ ఊరుకోవాలా అని అన్నారు. దీనిపై ఇప్పటికే జిల్లా కలెక్టర్ కుఫిర్యాదు చేసాం అని అన్నారు. దీనిపై కోర్టుకు వెళ్తామని హెచ్చరించారు. మాకు చెప్పి చెయ్యాలని మీడియా సమావేశంలో జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ డిమాండ్ చేశారు.

# తొలగించిన ఆశాకార్యకర్తను విధుల్లోకి తీసుకోవాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కలిగిరి మండలం రావులకొల్లులో ఇటీవల విధులనుండి తొలగించబడిన పందిటి విజయమ్మను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఆత్మకూరు సిఐటియు నాయకులు, ఆవాకార్యకర్తల సంఘ నాయకులు డిమాండ్ చేశారు. రాజకీయ ఒత్తిళ్ళతో విజయమ్మను తొలగించినందుకు నిరసనగా సిఐటయు ఆధ్వర్యంలో ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం ఆత్మకూరులోని అర్బన్‌పిహెచ్‌సి ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పిహెచ్‌సి ప్రతినిధులకు ఒక వినతిపత్రం అందజేశారు. ఆశాకార్యకర్త విజయమ్మను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఆశాకార్యకర్తలపై రాజకీయవేధింపులు లేకుండా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. రావులకొల్లు సర్పంచ్ తనకు సంబంధించిన వారిని ఆశాకార్యకర్తగా నియమించుకోవాల్న యోచనతో జిల్లా అధికారులకు విజయమ్మను తొలగించాలంటూ అర్జీలిచ్చారని, జిల్లా అధికారులు విజయమ్మకు నోటీసు ఇచ్చి విధులకు రావద్దని తెలిపారన్నారు. కొందరి రాజకీయ ప్రయోజనాలకోసం అనిచేస్తున్న వారిని తొలగించడం అత్యంత విచారకరమన్నారు. ఆశాకార్యకర్తకు అన్యాయం చేస్తున్న జిల్లా అధికారి వెంటనే విజయమ్మను విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఆత్మకూరు మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, అధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య, ఆశావర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు వై.పద్మజ, పి.అనిత, సయ్యద్ మహబూబ్‌జాన్, డి.విజయలక్ష్మి, ఎం.మస్తానమ్మ, పలువురు ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## నూతన మద్యం పాలసీ నోటిఫికేషన్ విడుదల

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** 2024–26 సంవత్సరాలకు గాను నూతన ఎక్సైజ్ పాలసీ అమలులో భాగంగా జిల్లాలో 182 రిటైల్ లిక్కర్ షాపులు మంజూరైనట్లు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారి ఏ.శ్రీనివాసులు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ప్రత్యేక గెజిట్ నోటిఫికేషన్ ద్వారా జిల్లాకు 182 రిటైల్ లిక్కర్ షాపులు మంజూరు చేసిందన్నారు. అక్టోబర్ 1 నుండి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని, ఔత్సాహిక వ్యాపారస్తులు రిటైల్ లిక్కర్ షాపులు కొరకు అక్టోబర్ 9వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని దరఖాస్తులు సమర్పించవలసి ఉందన్నారు. జిల్లాలోని నెల్లూరు–1, నెల్లూరు –2, కావలి, కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, ఇందుకూరుపేట, ఆత్మకూరు, పొదలకూరు, కందుకూరు తదితర ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్లలో రిజిస్ట్రేషన్ చేసిన దరఖాస్తులు అందించవచ్చునన్నారు. అక్టోబర్ 11వ తేదీ ఉదయం 8 గంటలకు నెల్లూరు నగరంలోని కస్తూర్భా కళాక్షేత్రంలో జిల్లా కలెక్టర్ వారిచే డ్రా ద్వారా ఎంపిక చేయబడుతుందని, అదే రోజున ఎంపికైన వారి జాబితా తెలియజేస్తామన్నారు. ఈ నెల 12 నుండి 2026 సంవత్సరం సెప్టెంబర్ 30 వరకు లైసెన్సు ద్వారా అమ్మకాలు జరుపుకోవచ్చునని తెలిపారు.



# మృతుల కుటుంబాలకు 'కంచి' ఆర్థికసాయం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, ప్రాంతంలో అనేక సామాజికసేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్నివర్గాల ప్రజలకు చేయూత నిస్తున్న నిత్యాన్నదాత, సామాజికసేవాప్రదాత, శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం ఇటవల పట్టణంలో మృతిచెందిన నలుగురి కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 40వేల ఆర్థికసాయమందించారు. పరమేశ్వరరెడ్డి తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోజుకు 650 మందివరకు ఉచితంగా అత్యంత రుచికరమైన భోజనం సమకూరుస్తున్న విషయం, మున్సిపాలిటీలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందిస్తుండడం, ఒక శవయాత్రా వాహనాన్ని, ఐదు శవశీతల పేటికలను సమకూర్చడం, స్తానిక మున్సిపల్ బస్టాండు వద్ద, నెల్లూరుపాళెం కూడలి వద్ద రోజూ వేలాదిమంది దాహార్తి తీర్చేలా తాగునీటిసౌకర్యం కల్పించడం, ప్రతిభా విద్యార్థులను నగదుపారితోషికాలతో ప్రోత్సహించడం తదితర అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం విధితమే. ఆయన సేవానిరతిని, వితరణనైజాన్ని, దానగుణాన్ని అందరూ వేనోళ్ళ కొనియాడుతున్నారు. కాగా మంగళవారం కంచి పరమేశ్వరరెడ్డి ట్రస్ట్ ప్రతినిధులు సోమవరపు యానాదిరెడ్డి, జయేంద్ర ప్రసాద్‌రెడ్డి, ఏ.నారశింహారెడ్డి తదితరులు ఇటీవల మృతిచెందిన కుటుంబాల వారికి 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందించారు. ఇటీవల 1వ వార్డు పరిధిలో మృతిచెందిన నాగినేని వెంకటేశ్వర్లు, 14వ వార్డు పరిధిలో మృతిచెందిన గోగుల పెద్దమాలకొండయ్య, 15వ వార్డు పరిధిలో మృతిచెందిన కొమరగిరి చెంచయ్య, 23వవార్డుపరిధిలో మృతిచెందిన షేక్ అబ్దుల్‌కరీమ్ కుటుంబాలను పరామర్శించి 10వేల వంతున అందజేశారు. వారు కంచి పరమేశ్వరరెడ్డికి కృతజ్ఞతలు తెలుపు పడంతోపాటు ఇబ్బందిగా ఉన్న తమ కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తున్న పరమేశ్వరరెడ్డిని భగవంతుడు సదా కాపాడాలని, ఇంకా అనేక సామాజిక సేవలందించేలా, తమలాంటి కుటుంబాలను ఆదుకునేలా భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు ఆకాంక్షించారు.

# సీఐటీయు ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయంలో ధర్నా




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు మాట్లాడుతూ.. నెల్లూరు నార్పల సంస్థలో ప్రజలకు మౌలిక సదుపాయాలైన మంచినీటి సరఫరా పారిశుధ్యం డ్రైనేజీ వీధిలైట్లు మొదలైన సౌకర్యాలు అందించడంలో కార్మికులు, ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారని కానీ వారు అనేక సమస్యలు ఎదుర్కొంటు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా చాలీచాలని జీతాలు అప్పులతో పస్తులు గడుపుతున్నారని తమకి వచ్చే జీతం తీసుకున్నా అప్పులకు అధిక వడ్డీలకు చెల్లించడానికి సరిపోతుందని తెలియజేశారు. ప్రభుత్వ బ్యాంకుల నుండి కార్మికులకు రుణాలు ఇప్పించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల జీతాలలో ఈఎస్ఐ పేరుతో వైద్య సదుపాయం సంబంధిత బెనిఫిట్స్ అందించడానికి డబ్బులు కట్ చేస్తున్నారని అన్నారు. ఈఎస్ఐ ద్వారా కనీసం ఒక్క పారాసెట్మాల్ టాబ్లెట్ కూడా అందకపోవడం విచారకరమని, దీనికి నగరపాలక సంస్థ అధికారుల నిర్లక్ష్య ధోరణి కారణమని వివరించారు. నిరంతరం దుమ్ము దూళి మురికిలో పనిచేసేటువంటి కార్మికులకు వివిధ రకాల జబ్బులు వస్తుంటాయని వేల రూపాయలు ప్రైవేట్ ఆస్పత్రులకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, నెలకు లక్షల రూపాయలు కార్మిక జీవితంలో పట్టుకుంటున్నప్పటికీ కార్మికులకు సరైనటువంటి వైద్యం అందించడంలో విఫలమవుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. పెరిగిన నగర జనాభా విస్తీర్ణానికి అనుగుణంగా కార్మికులు సంఖ్య పెంచకపోవడంతో పని భారం పెరిగిందని, కార్మికులపై వేధింపులు పెరిగాయని అన్నారు. నగరపాలక సంస్థలు కార్మికులు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాకుండా అభివృద్ధి సాధ్యమని, అవసరమైతే మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని వివరించారు. తక్షణమే అధికారులు స్పందించి ఈ సమస్యలు పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం నగరపాలక సంస్థ మేనేజర్ ఇనాయతుల్లాకి అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొండమ్మ అశోక్ శ్రీనివాసులు మారుతి బాలు తదితరులు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆదేశాల మేరకు 36వ డివిజన్ ఇన్‌చార్జ్ షేఖ్ అబ్దుల్ రసూల్ ఆధ్వర్యంలో పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. మంగళవారం 36వ డివిజన్ పరిధిలో అంబేద్కర్ నగర్, బ్రాహ్మణందపురం, మస్జిద్ వీధి, రామయ్య బడి వీధి, పటాన్ స్ట్రీట్, పెన్షన్ లైన్ వీధిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, యూనిట్ ఇన్‌చార్జ్ చల్లా భాస్కర్, సీనియర్ నాయకులు ముత్తు సింహాచలం, బూత్ కన్వీనర్లు వెంకట మారుతి, షేక్ సాజిద్, డివిజన్ పార్టీ నాయకులు షేక్ జిలానీ, కయ్యూరు మనోహర్, షేఖ్ ముజామిల్, నాయకురాలు సుగుణమ్మ పాల్గొన్నారు.



# వరద బాధితులకు ఆర్థికసాయం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పుల్లాయపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం గ్రామంలో తిరిగి రూ.5,267లు నగదును సేకరించారు. సేకరించిన నగదును ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి సుబ్బారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ మొత్తానికి ఉపాధ్యాయులు మరి కొంత నగదున జోడించి మొత్తం రూ.10 వేలను ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడబండ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ ఖాదర్ బాషా, ఉపాధ్యాయులు ఆదిలక్ష్మిదేవి, ప్రశాంతకుమారి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్ల రామయ్యని కలిసిన మాలేపాటి

**కావలి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పులిట్ బ్యూరో సభ్యులు వల్ల రామయ్యని మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. రాజకీయాల గురించి కొంతసేపు చర్చించుకున్నారు. పాత పరిచయాలను దృష్టిలో ఉంచుకొని తమ అనుభవాలను పంచుకున్నారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మనవ రవిచంద్ర కూడా ఉన్నారు.

## మద్యందుకాణాల్లో పనిచేస్తున్నవారికి న్యాయం చేయాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మద్యందుకాణాల్లో పనిచేసే తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ప్రభుత్వం ఈనెల12వతేదీనుండి ప్రవేటు వ్యాపారులద్వారా మద్యందుకాణాలను నిర్వహించే నూతనమద్యం పాలసీని ప్రకటించడం తెల్పిందే. కాగా ప్రభుత్వం ఇప్పటివరకు నిర్వహించిన మద్యం దుకాణాల్లో పని చేస్తున్నవారు మంగళవారం నిరసన తెలుపుతూ తమను రోడ్డునవేయడం అన్యాయమని, ఈ దుకాణాల్లో పనిచేస్తూ ఆ వేతనాలతో జీవనం సాగిస్తున్నామని, ఉపాధికోల్పోతే జీవనం కష్టతరమవుతుందని పేర్కొన్నారు. తమను కొత్తగా ఏర్పాటుచేసే మద్యం దుకాణాల్లో పనిచేసేలా ఉద్యోగభద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో గాంధీజయంతి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి1 అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్త షేక్ షకీలా ఆధ్వర్యంలో మంగళవారం ముందస్తు గాంధీజయంతి వేడుకలను నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఓ చిన్నారిచేత గాంధీజీవేషధారణ గావించగా అందరినీ ఆకట్టుకుంది. గాంధీజీ జీవితవిశేషాలను షకీలా చిన్నారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్ర సహాయకురాలు విజయమ్మ, పలువురు మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కందమూరుకి పేరు తెచ్చిన చదువుల తల్లి జి.జాహ్నవి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని కందమూరుకి చెందిన జీ.జాహ్నవి అనే విద్యార్థి సౌత్ మోపూర్‌లోని శ్రీపాద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో పదో తరగతి పూర్తి చేసి పదికి పది పాయింట్లు సాధించి ఉన్నత విద్యను అభ్యసించాలని లక్ష్యంతో ఇంటర్మీడియట్ పూర్తి చేసి తిరుపతిలోని బాలాజీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సంపాదించింది. కందమూరు గ్రామంలో ప్రజలు విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా పదో తరగతి పూర్తి చేస్తున్న శ్రీపాద ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ సుబ్రహ్మణ్యం, స్కూల్ స్టాఫ్ అభినందించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన ఎక్సైజ్ పాలసీ గెజిట్ విడుదల

- 11న లక్కీ డ్రా..
- డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా 182 మద్యం షాపుల లైసెన్స్ జారికి గెజిట్ విడుదల చేసినట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం డీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2024-26 రెండు సంవత్సరాలు గాను ప్రైవేటు మద్యం దుకాణాలు నిర్వహించే లైసెన్సుల జారీ కోసం ఒకటో తేదీ నుంచి 9వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. 11వ తేదీ నెల్లూరు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో డ్రా తీయడం జరుగుతుందన్నారు. అప్లికేషన్ ఫీజును రెండు లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించిందని డిసి చెప్పారు.